# నవ్వుల్... పువ్వుల్

వి. శ్యామ్ కుమార్

సురేష్: 'నువ్వు ఎప్పుడు స్లిమ్‌గా ఉంటావు. రహస్యం ఏంటి? అడిగాడు?

సంజయ్: 'మా ఆవిడ చేసే వంట వల్ల ఇలా అన్నాడు' బాధగా.

❖ ❖ ❖ ❖

అభిమాని: 'సార్ మీ నవలలు చదువుతుంటే, ఇంగ్లీషు నవలలు చదివినట్టుంది సార్'.

రచయిత: 'థ్యాంక్స్, అందుకే ఈ సారి ఇంగ్లీషు నవలని డైరెక్టుగా దించేసి నా పేరు పెట్టుకొందామనుకుంటున్నాను' అన్నాడు చిరాకుగా.

❖ ❖ ❖ ❖

రాజేష్: 'నవ్వు ఎఫ్ఎం రేడియో యాంకర్ కి లవ్ లెటర్ ఇస్తే ఏముంది?' అడిగాడు.

సంతోష్: 'మీకోసం ప్రేమతో తెలుసా నీకు తెలియందే ప్రేమించకు. అనే పాట సాయంత్రం ఎఫ్‌లో వేస్తాం. విని ఆనందించండి'

❖ ❖ ❖ ❖

మిస్సుడ్ కాల్ అంటే?

'తన అవసరానికి ఎదుట వాళ్ళను బిల్లు కట్టడానికి

ఒప్పించడం.

❖ ❖ ❖ ❖

నదుల పేర్లు, ఆడవాళ్ళు పేర్ల మీద ఎందుకు పెడతారు?

వాళ్ళూ ఎప్పుడు ప్రశాంతంతగా ఉంటారో, ఎప్పుడు ఉధృతం అవుతారో తెలుసుకోలేం కాబట్టి.

❖ ❖ ❖ ❖

తల్లి: తెల్లబోయేది ఎప్పడు

శోభనం రాత్రి కూతురు పాలు తాగితే నిద్ర వస్తుందట

స్ట్రాంగ్ టీ ఒకటి పంపించమంటున్నాడు. మా ఆయన"

అనప్పడు.

❖ ❖ ❖ ❖

శోభనం గదిలో....

పెళ్ళికొడుకు: 'నీతో శోభనం కోసం ఎంత తపన పడ్డానో తెలుసా"

అన్నాడు.

పెళ్ళి కేతురు : 'మీరు కట్నంకోసం పడిన తపన ముందు ఇదెంత' అన్నది.

❖ ❖ ❖ ❖

దోషి, నిర్దోషి ఇద్దరూ రక్షించబడేది ఎక్కడ?

కోర్టులో జడ్జి వాయిదాల దెబ్బతో

❖ ❖ ❖ ❖

అతి విడాకుల లాయర్?

తను వెళ్ళే పెళ్ళిలో, వధూవరులకు తన విజిటింగ్ కార్డులు ఇచ్చేవాడు.

❖ ❖ ❖ ❖

సునీత: 'మా ఆయనతో తెగ చిక్కు వచ్చిందే' అంది.

అనిత: 'ఏం?' అడిగింది.

సునీత: 'మేం ఇచ్చిన కట్నం ప్రకారం ప్రవర్తించాలి కదా. అలా చేయడు అంది.

❖ ❖ ❖ ❖

మేనేజర్: 'ఇక్కడ వళ్ళు వంచి పని చేస్తేనే, పైకి వెళ్ళొచ్చు' అన్నాడు.

కొత్త ఉద్యోగి: 'నాకు ఆ సమస్య ఏమీ రాదు సార్
పది సంవత్సరాలు స్కూల్ బ్యాగులు మోసా పొద్దున 7 గంటల నుండి రాత్రి ఏడు గంటల వరకూ స్కూల్లో ఉండి చదివా' అన్నాడు.

❖ ❖ ❖ ❖

హీరోయిన్: 'నాకు ఉత్తమ బాల నటి అని అవార్డు వచ్చిందేంటి?' అడిగింది ఆశ్చర్యంగా

మరో హీరోయిన్: 'నువ్వు చిన్న పిల్లలు వేసుకునే బట్టలు వేసుకుని నటిస్తావు

కదా' అంది.

❖ ❖ ❖ ❖

జడ్జీలకూ, టీవీ సీరియల్స్‌కు ఉన్న పోలిక? సాగదీయటం.

❖ ❖ ❖ ❖

బిజినెస్ చేయకున్నా కోట్లు సంపాదింపవాళ్ళు? రాజకీయనాకుడు

❖ ❖ ❖ ❖

ప్లస్ (+) గుర్తు అర్థమేంటి? క్లీనిక్ లోపల డాక్టర్ డబ్బులు ప్లస్ అవుతుంటాయని.

❖ ❖ ❖ ❖

గవర్నమెంట్ ఉద్యోగి?

'పెళ్ళిలో కట్నం ఒకే, ఇంకా ఏమైనా పై సంపాదన ఉంటుందా?' అని ఆలోచించే వాడు.

❖ ❖ ❖ ❖

ఎప్పటికీ బయట పడని రహస్యం? హీరోయిన్ వయస్సు

❖ ❖ ❖ ❖

తమ కన్నా సొంత విషయాలు:

'ప్రొఫెషన్ బంధుమిత్రుల పైన ఎక్కువ ఇంట్రెస్ట్ చేసేవాళ్ళను ఏమంటారు? గవర్నమెంట్ ఉద్యోగస్తులు

❖ ❖ ❖ ❖

లంచం: 'మన పనులు వేగవంతం, సొసైటీ రోగవంతం చేసేది

❖ ❖ ❖ ❖

టీచర్: 'ఫుట్‌బాల్ మీద వ్యాసం రాయడానికి మీకు అరగంట టైమ్ ఇస్తున్నాను' అంది.

రాము: 'పేపర్ మీద రాయడానికే అరగంట పడుతుంది. మరీ ఫుట్‌మీద మీ రాయడానికి గంట సమయం ఇవ్వండి' అన్నాడు.

❖ ❖ ❖ ❖

రమ: ఫోన్లో 'నేను రమని మాట్లాడుతున్నాను ప్రేమిస్తున్నానని చెప్పే మోసం చేస్తావా?' అని అంది కోపంగా

ఇంతకీ నువ్వు ఎ రమవా, పి. రమవా అని అవతల నుంచి వినిపించింది.

❖ ❖ ❖ ❖

డాక్టర్: 'ఈ మధ్య ఓ ప్లాస్టిక్ సర్జరీ ఆపరేషన్ చేశానయ్యా' అన్నాడు.

రెం డో డాక్టర్: 'అయితే' అన్నాడు.

మొ॥ డాక్టర్: నేను ముఖం సరిగా గుర్తు పట్టలేక పోవడంతో అతను ఫీజు ఇవ్వకుండా తప్పించుకున్నాడు'

అన్నాడు.

❖ ❖ ❖ ❖

బాస్: 'ఎందుకైనా మంచిది నా రూమ్ ముందు 13055' అనే బోర్డు తీసెయ్యి' అన్నాడు.

ఉద్యోగి: ' ఎందుకు సార్' అని అడిగాడు,

బాస్: 'ఇవ్వాళ్ళ మా ఆవిడ ఆఫీసు చూడడానికి వస్తానంది' అన్నాడు.

❖ ❖ ❖ ❖

జడ్జి: 'నువ్వు జైలు కెళ్తావా? లేక జరిమాన కట్టడానికి డబ్బులున్నాయా?'

దొంగ : 'జరిమానా కడతాను సార్. కోర్టులో అడిగాడు కోర్టు ఆవరణలో కాస్త తిరగనిస్తే చాలు' అన్నాడు.

❖ ❖ ❖ ❖

జడ్జి: 'అందరూ పెద్దవాళ్ళు ఇళ్ళల్లోనో దొంగతనం చేస్తున్నావ్ ఏంటి నీ ఉద్దేశ్యం. అని అడిగాడు,.

దొంగ: ' నా ఉద్దేశం చివరాఖరుకు డిజిపి ఇంట్లో దొంతనం చెయ్యాలని' అన్నాడు.

❖ ❖ ❖ ❖

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Navvul+Puvvul**

* * *